క్లుప్తంగా

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన



విగ్రహ ప్రతిష్ఠిస్తున్న భక్తులు

బెజ్జూర్: మండలంలోని సలుగుపల్లి గ్రామంలో రెబ్బెన మండలం ఇందిరానగర్ శ్రీ కనక దుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళి దేవస్థాన అర్చకులు దేవార వినోద్ స్వామి ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి ప్రతిష్ఠాపన గురువారం నిర్వహించారు. గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

విశ్రాంత ఉద్యోగులకు ప్రత్యేక కౌంటర్



ప్రత్యేక కౌంటర్ వద్ద విశ్రాంత ఉద్యోగులు

ఆసిఫాబాద్అర్బన్: జిల్లా కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విశ్రాంత ఉద్యోగుల కోసం ప్రత్యేక కౌంటర్ నం.1 ఏర్పాటు చేసినట్లు బ్యాంకు మేనేజర్ రవికుమార్ తెలిపారు. బ్యాంకులో గురువారం ప్రత్యేక కౌంటర్‌ను విశ్రాంత ఉద్యోగులతో కలిసి ప్రారంభించారు. పెన్షనర్లు లావాదేవీలు, ఇతర సేవలు ప్రత్యేక కౌంటర్ ద్వారా పొందాలని సూచించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రవికుమార్, అసిస్టెంట్ మేనేజర్ భాను ప్రకాశ్‌కు విశ్రాంత ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు కర్ణాగౌడ్, ఆసిఫాబాద్ యూనిట్ అధ్యక్షులు రమేశ్, విశ్రాంత ఉద్యోగులు లింగయ్య, వినోద్, రామారావు, వెంకటేశ్వర్లు, ప్రదీప్ దేశ్‌ముఖ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

‘ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్’



మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

నార్నూర్: ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తుందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశం హాల్‌లో డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను కోరగా.. రెండు రోజుల క్రితం గిరిజన సంక్షేమశాఖ నుంచి గిరిజనులకు 4వేల ఇళ్లు మంజూరు చేస్తూ జీవో విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందనే ఆరోపించారు. అధికారులు ప్రత్యేకంగా పరిశీలించి అర్హులకు మాత్రమే ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్నా.. ఇప్పటి వరకు ఎమ్మెల్యేలకు రావాల్సిన సీడీఎఫ్ గ్రాంట్ మంజూరు చేయలేదన్నారు. ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. సమావేశంలో తహసీల్దార్ జాడి రాజ లింగు, ఎంపీడీవో గంగాసింగ్, ఎంపీవో సాయిప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

బస్టాండ్‌లో సమస్యలు..!



బస్టాండ్ ఆవరణలో నిలిచిన వర్షం నీరు

కాగజ్‌నగర్‌టౌన్: ప్రయాణికుల రాకపోకలతో నిత్యం సందడిగా ఉండే కాగజ్‌నగర్ పట్టణ బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. పట్టణంతో పాటు నియోజకవర్గంలోని కౌటాల, సిర్పూరు(టి), చింతలమానెపల్లి, బెజ్జూరు, దహెగాం, పెంచికల్‌పేట మండలాల నుంచి ప్రజలు నిత్యం కాగజ్‌నగర్ పట్టణ కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. వారికి కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఫ్యాన్లు పని చేయక ఉక్కపోతతో ప్రజలు విలవిలాడుతున్నారు. కుక్కలు, పశువులు బస్టాండ్ ఆవరణలో తిరుగుతున్నాయి. మూత్రశాలలకు తలుపులు లేవు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వసతులు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



అధ్వానంగా తాగునీటి కుళాయిలు



ప్రయాణికులతో కిక్కిరిసిపోయిన బస్టాండ్

కాల్చేస్తే కాలుష్యం..

- పర్యావరణానికి ముప్పు
- సేంద్రియం, కర్బనం పెరిగే ఆస్కారం
- కలియదున్నితే భూసారం పెరుగుదల

కెరమెరి: రైతులు పత్తి, మిర్చి, మొక్కజొన్న, కంది కొయ్యలను కాలుస్తూ వాతావరణ కాలుష్యానికి కారణమవుతున్నారు. పంట చేతికి వచ్చిన అనంతరం వాటి కొయ్యలను అదే పొలంలో కలియదున్నితే భూసారం పెరుగుతుందని వ్యవసాయాధికారులు అవగాహన కల్పించకపోవడంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. కెరమెరి మండలంలో 31 గ్రామ పంచాయతీలు ఉండగా 8,124 మంది రైతులు ఉన్నారు. 29 వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారు. అందులో 25 వేల ఎకరాల్లో పత్తి, రెండు వేల ఎకరాల్లో కంది, జొన్న, మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నారు.

పశువుల మేతగా ఉపయోగం

మొక్కజొన్న, వరి కొయ్యలను పశువులకు మేతగా ఉపయోగించవచ్చు. పత్తి, మిర్చి, కంది కొయ్యలను వంటచెరుకుగా కూడా ఉపయోగించవచ్చని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. సేంద్రియ ఎరువులతో కంపోస్టింగ్, పుట్టగొడుగుల సాగు కోసం ఉపయోగించవచ్చు. నేలలో కార్బన్ స్థాయితో పాటు భూ భౌతిక లక్షణాలు పెరుగుతాయి. నేలను కలియదున్నితే సేంద్రియం, కర్బనం పెరుగుతుంది. తద్వారా సూక్ష్మజీవుల సాంద్రత పెరిగి నత్రజని ఇతర పోషకాల లభ్యత పెరగుతుంది. నేలలో కలియదున్నడానికి పత్తిలో షెడ్డర్ వాడుకోవాలి. దీని వల్ల పంట వ్యర్థాలు భూమిలో కలిసిపోయి నేల సామర్థ్యం పెరుగుతుంది. నేల కోతకు గురి కాకుండా ఉంటుంది. భూమికి నీటిని, పోషకాలను నిల్వ ఉంచే గుణం పెరుగుతుంది.



బాబేఝరిలో పత్తి పుల్లలను ఏరుతున్న రైతులు

కొయ్యలను కాల్చితే..

- పర్యావరణం కలుషితమవుతుంది.
- భూసారం క్షీణించడంతో పాటు నత్రజని కార్బన్ స్థాయి తగ్గుతుంది. ఉపయోగకరమైన సూక్ష్మజీవులు, కీటకాలు చనిపోతాయి.
- పంటలకు మేలు చేసే వానపాములు, మిత్ర పురుగులు చనిపోయి పంట దిగుబడి రాదు.
- భూమిలో నత్రజనితో పాటు భాస్వరం, పోటాషియం, సల్ఫర్‌కు నష్టం వాటిల్లుతుంది.
- వరి గడ్డిని కాల్చడం వల్ల వెలువడే మిథేన్ సంబంధిత వాయువుల ద్వారా ఓజోన్ పొర దెబ్బతిని మానవాళి మనుగడకు ముప్పువాటిల్లే ప్రమాదం ఉంది.

దిగుబడి తగ్గుతుంది



వరి కొయ్యలను తగులబెట్టడంతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుంది. పంటలకు మేలు చేసే మిత్ర పురుగులు మరణిస్తాయి. పంట దిగుబడి తగ్గుతుంది. కొయ్యలను పొలంలో కలియదున్నితే ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. సేంద్రియ ఎరువుగా మారుతుంది.

– ఎస్.గోపీకాంత్, ఎంఏవో, వాంకిడి

- పశుగ్రాసం కొరత ఏర్పడి పశుపోషణ భారమవుతుంది.
- ఫలితంగా పాల ఉత్పత్తి కొరత ఏర్పడుతుంది.

పోడు రైతులను ఇబ్బంది పెట్టొద్దు

బెజ్జూర్: మండలంలోని పోడు రైతులను ఇబ్బంది పెట్టొద్దంటూ బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. గురువారం బెజ్జూర్ ఇన్‌చార్జి ఎఫ్‌ఆర్‌వో శ్రావణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితం నుంచి పోడు భూములపై జీవనం సాగిస్తున్న చిన్న రైతులను ఇబ్బంది పెట్టొద్దన్నారు. పోడు రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో బుస సారయ్య, ఖాజామీయ, మోహన్, తిరుపతి, బాబు, దోనజి, సతీష్, బాపురావు, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం తగ్గించాలి



వినతిపత్రం అందజేస్తున్న కార్యదర్శులు



కౌటాలలో..

పెంచికల్‌పేట్: పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం తగ్గించాలని పంచాయతీ కార్యదర్శులు అన్నారు. గురువారం మండలంలోని ఎంపీడీవో ఆల్బర్ట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీలకు నిధులను విడుదల చేయక పోవడంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జయ శ్రీ,, రాకేశ్, శ్రీకాంత్, శ్రీధర్, చంద్రయ్య, చంద్రశేఖర్, మధుకర్, నరేశ్, రమేశ్ పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలి

కౌటాల: గ్రామ పంచాయతీల నిర్వహణకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఎంపీవో మహేందర్‌రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో గత 15 నెలలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయకపోవడంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. తమ సొంత నిధులతో గ్రామ పంచాయతీల్లో పనులు చేస్తున్నామని, నిధుల లేమితో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని వాపోయారు. కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం మండలాధ్యక్షుడు భాస్కర్, కవిత, సాయి కృష్ణ, రమేశ్, సాయి పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు ఛత్రపతి శివాజీ

కౌటాల: ఆదర్శనీయుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ అని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. గురువారం మండలంలోని గుడ్లబోరి గ్రామంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఆయన ఆరె సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాపరంగా, సామాజికపరంగా అభివృద్ధికి మార్గదర్శకుడుగా ఛత్రపతి శివాజీ మహరాజ్ అని కొనియాడారు. శివాజీ దేశంలోని ప్రజలందరికి ఎంతో మేలు చేశారన్నారు. ఆరె కులస్థులందరు విద్యాపరంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో ఆరె సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాదారాం, జిల్లా గౌరవ అధ్యక్షుడు నారులే వానుపటేల్, మండలాధ్యక్షుడు వసంత్‌రావు, తిరుపతి, గోపాల్, భీకాజీ, ఎల్ములే దత్తు, భోయరే రాధేశ్యాం, సునీల్, బాజీరావు పాల్గొన్నారు.



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోనప్ప

రోడ్లపైనే పశువులు



రోడ్డుపై పశువుల సంచారం

- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

కౌటాల: కౌటాల మండల కేంద్రంలో రోడ్డుపైనే పశువులు సంచరిస్తున్నాయి. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కొన్ని రోడ్డు ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. అయినా.. అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు వాపోతున్నారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ తిష్టవేసి ఇబ్బందికి గురి చేస్తున్నాయి. వీటి సంరక్షణపై యాజమానులకు ఎలాంటి శ్రద్ధ లేకుండా పోయింది. అలాగే వీధి కుక్కలు కూడా రోడ్లపై సంచరిస్తూ.. ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి.

వాహనదారులకు ఇబ్బంది..

పగలు, రాత్రి లేకుండా రోడ్లపై పశువులు సంచరిస్తు ఉండడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. యాజమానులు నిర్లక్ష్యం చేయడంతో రోడ్లపైనే నిద్రిస్తున్నాయి. వీటిని నియంత్రించడంలో అధికారులు చోద్యం చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి రోడ్లపై ఆవులు, గేదెలు, ఎద్దుల యాజమానులకు నోటీసులు జారీ చేసి జరిమానా విధించాలి. కానీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై పశువులు సంచరించకుండా చూడాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం

మూగజీవాలు రహదారులపై సంచరిస్తుడండతో ఇబ్బంది పడుతున్నాం. పశువులు రోడ్డుపై తిష్ట వేసి వాహనాలకు అడ్డంగా వస్తున్నాయి. రాత్రి వేళ్లలో రోడ్ల పైనే పశువులు నిద్రిస్తుండడంతో వాహనాలు నడపడానికి ఇబ్బంది అవుతుంది. యాజమానులు మూగజీవాలను విచ్చల విడిగా వదిలేస్తున్నారు.. వీటిని ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు.

– శంకర్, కౌటాల

రోడ్డుపైనే కూరగాయల వ్యర్థాలు

కాగజ్‌నగర్ టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలోని ఇందిరా మార్కెట్‌లో వ్యాపారులు కూరగాయల వ్యర్థాలను రోడ్డుపైనే పడేస్తున్నారు. దీంతో దుర్వాసన వస్తుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో వ్యాపారులు మార్కెట్ రోడ్లపైనే పడేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




రోడ్డుపై పడేసిన కుళ్లిన కూరగాయల వ్యర్థాలు

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్లు



వీడ్కోలు పలుకుతున్న నాయకులు, సిబ్బంది



బాధ్యతలు స్వీకరిస్తున్న రామ్మోహన్



సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు



సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

పెంచికల్‌పేట్: పెంచికల్‌పేట్ తహసీల్దార్‌గా పుష్పలత గురువారం బాధ్యతలు స్వీకరించారు. పెంచికల్‌పేట్ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన వెంకటేశ్వర్‌రావు కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లగా.. కౌటాల తహసీల్దార్‌గా పనిచేస్తున్న పుష్పలతను పెంచికల్‌పేట్ తహసీల్దార్‌గా బదిలీ చేశారు. కార్యాలయ సిబ్బంది తహసీల్దార్‌కు ఘన స్వాగతం పలికారు.

దహెగాం తహసీల్దార్‌గా మునవర్ షరీఫ్..

దహెగాం: మండల తహసీల్దార్‌గా మునవర్ షరీఫ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన కవిత వాంకిడి మండలానికి బదిలీ అయ్యారు. చింతలమానెపల్లి మండల తహసీల్దార్‌గా పని చేసిన మునవర్ షరీఫ్ బదిలీపై దహెగాంకు వచ్చారు.

బెజ్జూర్ తహసీల్దార్‌గా రామ్మోహన్

బెజ్జూర్: మండల నూతన తహసీల్దార్‌గా రామ్మోహన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ భూమేశ్వర్ కెరమెరికి బదిలీ కాగా, ఆయన స్థానంలో రామ్మోహన్ బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ భూ అక్రమాలు చేస్తే సహించేది లేదన్నారు.

కౌటాల తహసీల్దార్‌గా ప్రమోద్

కౌటాల: కౌటాల తహసీల్దార్‌గా ప్రమోద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కౌటాల తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన పుష్పలత పెంచికల్‌పేటకు బదిలీపై వెళ్లారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన ప్రమోద్ కౌటాలకు బదిలీపై వచ్చారు.

రెబ్బెన తహసీల్దార్‌కు సన్మానం

రెబ్బెన: రెబ్బెన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సూర్యప్రకాష్‌ను గురువారం మండల కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ నాన్‌ఎక్స్ అఫీషియల్ సభ్యులు లావుడ్య రమేశ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దేవాజీ, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, రాజేశ్, శ్రీని వాస్‌గౌడ్, చిరంజీవిగౌడ్, నర్సింగరావు పాల్గొన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్

కెరమెరి: తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.భూమేశ్వర్‌ను గురువారం వివిధ సంఘాల నేతలు ఘనంగా సన్మానించారు. మండలంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల కమిటీ చైర్మన్ రాథోడ్ రమేశ్, నాయకులు బానోత్ సుభాష్, రాథోడ్ అర్జున్, రాథోడ్ ఆత్మారాం, ఉపాధ్యాయ సంఘాల నాయకులు నైతం నారాయణ, చహకటి శ్యాంరావు, ఆత్రం మోతీరాం, సభంత్‌రావు పాల్గొన్నారు.

జొన్న కొనుగోళ్ల గడువు పెంచండి

నార్నూర్: కలెక్టర్ గారు.. జొన్న కొనుగోలు గడువును వచ్చే నెల 10 వరకు పెంచండి. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రైతులు జొన్న పంటను తీయలేకపోయారని దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారని జిల్లా కలెక్టర్ రాజర్షిషాకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి సెల్‌ఫోన్ ద్వారా వివరించారు. గురువారం మండల పర్యటనకు వచ్చిన ఆమె గంగాపూర్ గ్రామంలో రైతులు కలిసి జొన్న పంటను పరిశీలించారు. వర్షానికి జొన్న తడిసి మొలకలు రావడంతో రైతులు భారీగా నష్టపోయారని, కనీసం ఉన్న పంటను మార్కెట్‌లో అమ్మేలా గడువును పెంచాలని ఎమ్మెల్యేను రైతులు కోరగా ఆమె వెంటనే జిల్లా కలెక్టర్‌కు సమస్యను వివరించారు.

‘గ్రామస్తులకు అండగా ఉంటా’

ఆసిఫాబాద్‌రూరల్: ఇప్పల్ నవేగాం గ్రామస్తులకు అండగా ఉంటానని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు అరిగెల నాగేశ్వర్ రావు అన్నారు. గురువారం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్లుగా ఇక్కడ గ్రామం ఉందని, ఎక్కడికీ తరాలించేది లేదని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించేదుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పెంటు, ప్రహ్లాద్, సంతోష్, శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న నాగేశ్వర్‌రావు